బీరప్ప దేవుడి దీవెనతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

మందపల్లిలో బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, మే 11: బీరప్ప దేవుడి దీవెనతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలను ఆగం చేస్తున్న ప్రభుత్వం కండ్లు తెరిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. ఆదివారం మండలంలోని మందపల్లిలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పాలన చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఆగం చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలోనే సిద్దిపేట రైలు కల నెరవేర్చామని, మందపల్లి వద్ద డీఎక్స్‌ఎన్ కంపెనీ తెచ్చి ఎంతో మందికి ఉపాధి కల్పించామన్నారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులు, సభ్యులు హరీశ్‌రావును సత్కరించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన హరీశ్‌రావు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, మే 11: సిద్దిపేట పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహాలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరయ్యారు. పట్టణంలో వైశ్య కన్వెన్షన్ హాల్, వడ్డేపల్లి దయానంద్ గార్డెన్, నందాల వెంకటలక్ష్మి గార్డెన్, మొకిడి నర్సింహారెడ్డి గార్డెన్, తాడూరి బాలగౌడ్ ఫంక్షన్‌హాల్, బాలాజీగార్డెన్, పోలీస్ కన్వెన్షన్‌హాల్, ముదిరాజ్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పెండ్లికి హాజరైన హరీశ్‌రావు

గజ్వేల్, మే 11: గజ్వేల్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తోట శ్రీనివాస్ చెల్లెలు వివాహం రిమ్మనగూడ రింగ్‌రోడ్డు వద్ద బింగి ఎల్లయ్య గార్డెన్స్‌లో జరిగింది. ఈ వివాహానికి ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు దేవీ రవీందర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



పెండ్లికి హాజరైన మాజీమంత్రి హరీశ్‌రావు, చిత్రంలో బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), మే 11: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం సాయంత్రం మద్దూరులోని హైస్కూల్‌లో కొనసాగుతున్న హ్యాండ్‌బాల్ సమ్మర్ క్యాంపును ఆయన సందర్శించారు. విద్యార్థులతో కొద్దిసేపు హ్యాండ్‌బాల్ ఆట ఆడి ఉత్సాహపర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల వల్ల పోటీతత్వం పెరుగుతుందన్నారు. అనంతరం హ్యాండ్‌బాల్‌లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న కోచ్, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన క్యాదర్శి దామెర మల్లేశం, పీడీ దామెర ప్రేమ్‌కుమార్‌ను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. అంతకుముందు బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మహ్మద్ ఫయాజ్ తండ్రి మహ్మద్ అబ్దుల్ హఫీద్ ఇటీవల మృతిచెందడంతో మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూర్గు నర్సింహులు, బోయిని మనోహర్, సిద్దిబీ, షఫీక్ అహ్మద్, పవన్ పాల్గొన్నారు.

ఘనంగా మాతృ దినోత్సవం

అంతర్జాతీయ మాతృ దినోత్సవంలో పాల్గొన్న మాతృమూర్తులు

మద్దూరు(ధూళిమిట్ట), మే11: మద్దూరు మండలం లద్నూర్ బేతనియ ప్రార్థన మందిరం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మాతృమూర్తులతో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాస్టర్ డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ తల్లి ప్రేమ ప్రపంచంలో అత్యంత శ్రేష్ఠమైనదన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జీడికంటి సుధాకర్, కార్యదర్శి మాచర్ల ఆశివ్, కోశాధికారి జీడికంటి ప్రకాశ్, పాకాల డానియేలు, యూత్ అధ్యక్షుడు జీడికంటి జయరాజు, గౌరవ అధ్యక్షుడు జిడికంటి సామేల్, జీడికంటి మధు, మంద ప్రసాద్, జీడికంటి ఇసాక్ పాల్గొన్నారు.

రేబర్తిలో 'బడిబాట'

బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

మద్దూరు(ధూళిమిట్ట), మే11: మద్దూరు మండలం రేబర్తి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం ముందోస్తు బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడికి పంపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రైవేట్‌కు దీటుగా ఉత్తమ బోధన అందుతుందన్నారు. సర్కారు బడుల్లో ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సర్కారు బడులను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రభాను, సంపత్‌కుమార్, రఫత్ ఉమర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

వీరమరణం పొందిన సైనికులకు నివాళి

కొండాపూర్‌లో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

మద్దూరు(ధూళిమిట్ట), మే11: పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు ధూళిమిట్ట మండలం కొండాపూర్ గ్రామస్తులు శనివారం రాత్రి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మంద రాజు, కోడం నీలయ్య, కనకచారి, బీమగోని శంకరయ్య, లింగాల సంపత్, తుమ్మలపల్లి నర్సింహులు, దుడ్డెల విజయ్, కోడం గోపాల్, మంద సురేశ్, బందారం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యౌషధం మాటున అక్రమాలు

- అనారోగ్యాలకు గురవుతున్న భక్తులు, ఒగ్గు పూజారులు, అర్చకులు
- కిలోకు రూ.200 లభించే పసుపు ఇక్కడ రూ.100 మాత్రమే

మల్లన్న క్షేత్రంలో కల్తీ పసుపు విక్రయాలు

మార్కెట్‌లో లభించే నాణ్యమైన పసుపు

కొమురవెల్లిలో విక్రయానికి సిద్ధంగా ఉన్న కల్తీ పసుపు

చేర్యాల, మే 11: కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రంలో పరమ పవిత్రంగా, దివ్య ఔషధంగా ఉపయోగించే పసుపు మాటున పలువురు అక్రమ వ్యాపారం చేస్తున్నారు. కొన్ని మాసాలుగా మల్లన్న క్షేత్రంలో కల్తీ పసుపు విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో రూ.200 నుంచి 260కి లభించే పసుపు మల్లన్న క్షేత్రంలో కేవలం రూ.100కి లభిస్తుందంటే అక్రమ వ్యాపారం ఏమేరకు జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు.బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు ప్రతి ఆదివారం 100 క్వింటాళ్ల పసుపును స్వామి వారికి మొక్కుల రూపంలో చెల్లించుకుంటారు. మిగిలిన రోజుల్లో ప్రతి ఆదివారం 10 క్వింటాళ్ల వరకు సమర్పించుకుంటారు. ముఖ్యంగా మల్లన్న క్షేత్రంలో పసుపును బొట్టుగా వాడటంతో పాటు పట్నం వేసే సమయంలో పసుపు విరివిగా ఉపయోగిస్తారు. కొందరు భక్తులు బండారి మొక్కు పేరిట తమ బరువు ఎంత ఉంటే అన్ని కిలోల పసుపును సైతం మొక్కురూపంలో సమర్పించుకుంటారు.కొందరు అదే పసుపును దివ్యౌషధంగా భావిస్తూ నోట్లో వేసుకోవడంతో పాటు ఇంటికి తీసుకువెళ్లి రోజువారీగా బొట్టు పెట్టుకుంటారు. బహిరంగ మార్కెట్ రూ.200కు పైగా లభించే పసుపు విక్రయదారులకు రూ.60 సరఫరా చేస్తుండటంతో భక్తులకు రూ.100కు విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు పసుపు లభిస్తుందనే విషయాన్ని మాత్రమే భక్తులు కొనుగోలు చేస్తున్నారని, తక్కువ ధర మాటున నకిలీ అవుతుందనే విషయాన్ని పట్టించుకోకపోగా స్వామి వారికి మొక్కుల రూపంలో సమర్పిస్తున్నారు. అనంతరం మొక్కుల రూపంలో సమర్పించిన పసుపును ఇంటికి తీసుకువెళ్లి దానిని అత్యంత పరమ పవిత్రంగా వంటల్లో వాడటంతోపాటు రోజువారీగా నుదుట ధరించడం, నోట్లో వేసుకుంటూ అనారోగ్యాలకు గురవుతున్నారు.కల్తీ పసుపును ఉపయోగిస్తున్న అర్చకులు, ఒగ్గు పూజారులు సైతం పలు శ్వాసకోశవ్యాధులకు గురవుతున్నారు. కొందరు బొట్టుగా ఇదే పసుపు పెట్టుకోవడంతో నుదుటిపై పొక్కులు వస్తున్నాయి.

వరి పిండి.. పొడితో పసుపు తయారీ

స్వామి వారి క్షేత్రంలో ఉపయోగిస్తున్న పసుపును కొందరు అక్రమార్కులు బియ్యం పట్టిస్తే వచ్చే పిండికి రంగులు కలిపి పసుపుగా మారుస్తున్నారు.మరికొందరు బోరువేసే సమయంలో లభించే సన్నటి పొడర్‌కు రంగులు కలిపి పసుపుగా మార్చి మల్లన్న క్షేత్రంలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఐఎస్ఐ మార్కు ఉన్న స్వచ్ఛమైన పసుపుకు రంగుతో పాటు వాసన ఉంటుంది. కానీ ఇక్కడ లభించే పసుపుకు రంగు, వాసన ఉండడం లేదు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలనే తపనతో వచ్చిన భక్తులు ఇలాంటివి ఏమీ పట్టించుకోకుండా తమపని తాము చేసుకుని వెళ్లిపోతుండటంతో పసుపు అక్రమ వ్యాపారం పచ్చగా సాగుతున్నది. ఏటా స్వామివారి దర్శనానికి 25లక్షలకు పైగా భక్తులు వస్తుంటారు. వచ్చిన ప్రతి భక్తుడు మొక్కు చెల్లించుకునేందుకు కిలో పసుపును కొనుగోలు చేసినా ఏడాదిలో రూ. రెండున్నర కోట్ల విలువైన పసుపు అమ్ముడుపోతున్నట్లు స్థానికంగా అంచనా వేస్తున్నారు.మల్లన్న క్షేత్రంలో నాసిరకమైన పసుపు విక్రయాలు అరికట్టేందుకు సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయమై ఆలయ ఈవో అన్నపూర్ణను 'నమస్తే తెలంగాణ' ఫోన్‌లో వివరణ కోరగా ఆలయంలో రోజువారీగా పూజలు తదితర అవసరాలకు ఉపయోగించేందుకు స్వచ్ఛమైన పసుపును కొనుగోలు చేస్తున్నామన్నారు. పసుపు విక్రయదారులు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి త్వరలో వారితో సమావేశం ఏర్పాటు చేసి క్వాలిటీ పసుపును విక్రయించాలని ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అదే పద్ధతిలో కల్తీ పసుపు విక్రయిస్తే సంబంధితశాఖ అధికారుల దృష్టికి తీసుకుపోతామని తెలిపారు.

విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

సలాఖపూర్‌లో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

మద్దూరు(ధూళిమిట్ట), మే 11: మద్దూరు మండలం సలాఖపూర్‌లో ఈనెల 15న నిర్వహించతలపెట్టిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం గ్రామంలో విగ్రహావిష్కరణ కరపత్రాన్ని గ్రామస్తులతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ప్రభాకర్, ఎర్ర మల్లేశం, సిమోను, మనోహర్, కరుణాకర్, మల్లేశం, రవి, భిక్షపతి, స్వామి, ఆశీర్వాదం, అనిల్‌కుమార్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆకునూరులో సీపీఐ జెండాఆవిష్కరణ

సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న మంద పవన్

చేర్యాల, మే 11: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఘనత సీపీఐకే దక్కుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆకునూరులో గ్రామ శాఖ ఐదో మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అంగడి బజారు నుంచి కచ్చిరు చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఐ జెండాను ఆవిష్కరించి గౌడ కమిటీ హాల్‌లో అందె అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.సీపీఐ కార్మిక, కర్షకుల పక్షపాతిగా తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతుగా నిలిచి దున్నేవాడికే భూమి దక్కాలని 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర సీపీఐకి ఉందన్నారు. సీపీఐ స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా కీలక పాత్ర వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమయ్య, భాస్కర్‌రెడ్డి, కనకయ్య, సత్తయ్య, రాజు, సత్యనారాయణ, పరమశేఖర్, పుల్లారెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

పేద కుటుంబానికి 'చెలిమి' చేయూత

వెంకటేశం కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

వర్గల్, మే 11: మండలంలోని చౌదరిపల్లికి చెందిన చింత వెంకటేశం కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం చెలిమి ఫౌండేషన్ సభ్యులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 15 వేల విలువైన నిత్యావసర సరుకులు, కొంత నగదు అందజేశారు. చెలిమి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు స్వామివారి కల్యాణం

వర్గల్, మే 11: మండల కేంద్రంలో వేణుగోపాలస్వామి కల్యాణం సోమవారం రాత్రి 10 గంటలకు జరగనున్నట్లు ఆలయ పునర్నిర్మాణ దాత శ్రీటేకులపల్లి రాంరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆలయంలో స్వామివారి కల్యాణం తిలకించేందుకు వచ్చే భక్తుల కోసం ఉత్సవకమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం యాగశాలలో ప్రముఖ వేద పండితుడు మురళీధరచార్యుల ఆధ్వర్యంలో సుదర్శన హవనం నిర్వహించారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

సిద్దిపేట, మే 11: కేంద్రం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కోరుతూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి పిలుపునిచ్చారు. సిద్దిపేటలోని స్థానిక కార్మిక కర్షక భవన్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్యతో కలిసి ఆయన సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మధు, జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు కనకయ్య, వేణుగోపాల్, కరుణాకర్, సుధాకర్ పాల్గొన్నారు.

కళలు, సాహిత్యంతో సామాజిక చైతన్యం

మాట్లాడుతున్న వేణుగోపాల్

సిద్దిపేట టౌన్, మే 11 : కళలు, సాహిత్యంతో సామాజిక చైతన్యం కలుగుతుందని సంస్కార్ భారతి రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి చక్రవర్తి వేణుగోపాల్ అన్నారు. సిద్దిపేటలో సంస్కార్ భారతి అనే అఖిల భారత సంస్థను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సాహిత్యం ద్వారా సమాజంలోకి సంస్కారాలను తీసుకువెళ్లడమే సంస్కార్ భారతి ప్రధాన లక్ష్యమన్నారు. నేడు సమాజంలో కనుమరుగవుతున్న విలువలు కాపాడేలా సంస్కార భారతి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం సంస్కార్ భారతి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షురాలు లక్కిరెడ్డి విజయారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా మద్దుల నవీన్, మరో 25 మందిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సం స్కార్ భారతి ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రామమూర్తి

హుస్నాబాద్‌టౌన్, మే 11: హుస్నాబాద్ రేణుకాఎల్లమ్మ జాతర ఏర్పాట్లను హుస్నాబాద్ ఆర్డీవో రామమూర్తి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో నూతనంగా నియామకమైన ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరను ప్రశాంతంగా జరుపుకునేలా ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. జాతరకు హాజరయ్యే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మున్సిపల్, వైద్యం, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసుకోవాలని ఆయన సూచించారు. వేసవి దృష్ట్యా భక్తులు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని, శానిటైజేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయాన్ని శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలన్నారు. ఆలయంలో ధర్మదర్శనం, ప్రత్యేక దర్శనం, వీఐపీ దర్శనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం జాతరలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, తాగునీటి ట్యాంకు, మినరల్ వాటర్ ప్లాంట్ తదితర పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ సంస్థచైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఆలయ ఈవో కిషన్‌రావు, ఎస్సై తోట మహేశ్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఉత్సవ కమిటీ సభ్యులు పచ్చిమట్ల రాధ, పూదరి నర్సాగౌడ్, ముప్పిడి రాజిరెడ్డి, గడిపె రమాదేవి, పూదరి శ్రీనివాస్‌గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్‌గౌడ్, గాజుల భగవాన్, రాజయ్య, శరబంధం పాల్గొన్నారు.

మల్లన్న క్షేత్రంలో భక్తుల సందడి

గంగరేగుచెట్టు వద్ద భక్తుల సందడి

మల్లన్నకు పట్నం వేసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

చేర్యాల, మే 11: కొమురవెల్లికి ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారు 15వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయ ఈవో అన్నపూర్ణ తెలిపారు. భక్తులు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడిబియ్యం, కేశఖండన, గంగరేగుచెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు సమర్పించుకున్నారు. కొండపై ఉన్న రేణుకాఎల్లమ్మను భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించడంతో పాటు రాతిగీరల వద్ద ప్రదక్షిణలు చేసి కోడెల స్తంభం వద్ద కోడెలను కట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్ సురేందర్, ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాటేజీ నిర్మాణానికి రూ.15లక్షల విరాళం

కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం కాటేజీల నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారు. మల్లన్న క్షేత్రంలో 100 కాటేజీల నిర్మాణంలో భాగంగా శనివారం కరీంనగర్‌కు చెందిన దంపతులు విరాళం ఇవ్వగా అదివారం హైదరాబాద్ దోమలగూడకు చెందిన ఉప్పల స్వాతంత్ర, కోటేశ్వర్‌రావు దంపతులు కాటేజీ నిర్మాణం కోసం రూ.15లక్షల విరాళాన్ని ఆలయ ఈవో ఎస్.అన్నపూర్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మల్లన్న ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్ సురేందర్, ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువత గంజాయికి దూరంగా ఉండాలి

బేకరీలో తనిఖీ చేస్తున్న డాగ్ స్క్వాడ్ సిబ్బంది

సిద్దిపేట టౌన్, మే 11: యువత గంజాయికి దూరంగా ఉంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని సిద్దిపేట వన్‌టౌన్, టూటౌన్ సీఐలు వాసుదేవరావు, ఉపేందర్ సూచించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా ఆదివారం సిద్దిపేటలో నార్కోటిక్ డాగ్స్‌తో అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా.. రవాణా చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాల బారినపడకుండా తల్లిదండ్రులు పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు కొమురయ్య, రాజేశం, పోలీస్, డాగ్ స్క్వాడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు

గజ్వేల్, మే 11: పట్టణంలోని బస్టాండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, హనుమాన్ దేవాలయం రోడ్డుతో పాటు పట్టణ శివారు ప్రాంతాల్లో ఆదివారం నార్కోటిక్ డాగ్స్‌తో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అడిషనల్ సీఐ ముత్యంరాజు మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలను కనిపెట్టాలని సూచించారు. మత్తు పదార్థాల నివారణ కోసం తనిఖీలు చేపట్టామన్నారు. గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇతర మత్తు పదార్థాలను ఎవరైనా అమ్మితే 100కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఉమారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గజ్వేల్ మార్కెట్‌లో తనిఖీ చేస్తున్న పోలీసులు

నేడు అమ్మవారి కల్యాణానికి హాజరుకానున్న ఎమ్మెల్యే

తొగుట, మే 11 : మండలంలోని వెంకట్రావుపేటలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించే శ్రీకృష్ణ భగవాన్ రుక్మిణి అమ్మవారి కల్యాణ మహోత్సవానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఘనంగా పోచమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

మిరుదొడ్డి, మే 11: మిరుదొడ్డిలో ఆదివారం మాదిగ చైతన్య సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి ఆలయ తొమ్మిదో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మతల్లికి పంచామృతం, గణపతి పూజ, కలశస్థాపన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పురోహితుడు విఠాల రాజ పున్నయ్యశర్మ, భక్తులు పాల్గొన్నారు.

15న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దీక్ష

కొమురవెల్లి, మే 11 : మండల కేంద్రంలో ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 15న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఒకరోజు దీక్ష చేపట్టనున్నట్లు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తాడూరి భరత్ తెలిపారు. మండలంలో ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు లేక, దూరప్రాంతాలకు వెళ్లలేక చాలామంది చదువును మధ్యలోనే వదిలేస్తున్నారన్నారు. ముఖ్యంగా బాలికలకు ఇబ్బందిగా మారిందని, ఈ విద్యా సంవత్సరమే ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేసి అడ్మిషన్లు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

గజ్వేల్, మే 11: జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చినపిలుపు మేరకు ఈ నెల 20న దేశవ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా ఉద్యమించి కుల, మత విద్వేశాలను ప్రతిఘటిద్దామన్నారు. రాజ్యాంగ బద్ధంగా కల్పించిన హక్క